తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025
సంపుటి : 2
సంచిక : 339
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## రుణ భారాన్ని రాష్ట్ర ప్రజలపై
# ఎందుకు మోపినట్టు?

- ఎల్‌అండ్‌టీని వెళ్లగొట్టింది అందుకే: కేటీఆర్
- ఆ స్థలాలను, మాల్స్‌ను ఏం చేయబోతున్నరో చెప్పాలి
- ఎల్‌అండ్‌టీ సంస్థ మోయాల్సిన రూ.15 వేల కోట్ల
- ఇంతపెద్ద నిర్ణయాన్ని రాష్ట్ర క్యాబినెట్‌లో చర్చించారా?
- సీఎం వేధించడంతోనే మెట్రో నుంచి ఎల్‌అండ్‌టీ ఔట్
- మేడిగడ్డ బరాజ్ విషయంలో బీఆర్‌ఎస్‌ను బద్నాం చేసే
- మేం సృష్టించిన 20 వేల కోట్ల ఆస్తిని మీ చేతిలో పెడితే,
- మీరు 15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దితే ఊరుకోం
- సీఎంకు బీఆర్‌ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక



హైదరాబాద్, **(తరంగాలు)** హైదరాబాద్ మెట్రో నుంచి ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ గెంటివేత వెనుక 280 ఎకరాల భారీ భూ కుంభకోణం దాగి ఉన్నదని బీఆర్‌ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆరోపించారు. మెట్రోకు కేటాయించిన భూములు, మాల్స్‌పై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన అనుచరుల కన్నుపడిందని, వాటిని కాజేయడానికే ఎల్‌అండ్‌టీ సంస్థను కక్షగట్టి వేధించి తప్పుకొనేలా చేశారని విమర్శించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ బాధ్యతారాహిత్య, అ

మిగతా 2లో

## బాలకృష్ణ వ్యాఖ్యలు
## వినటానికే సిగ్గు పడుతున్నాం

- స్పీకర్ ఎందుకు వారించలేక పోయారో
- మాజీసిఎం, నటుడు చిరంజీవిని అవమానించినా లెక్కలేదా
- మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం



అమరావతి,**(తరంగాలు)**

అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికి సిగ్గుపడుతున్నాం అని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. బాలయ్య అసెంబ్లీలో మామూలుగా ఉన్నాడా? అని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్, చిత్ర పరిశ్రమలో ముఖ్య హీరో చిరంజీవిని అవమానించడం సరికాదని మండిపడ్డారు. మండలి చైర్‌లో ఒక దళితుడు కూర్చు న్నాడని అవమానించాలని చూస్తున్నార న్నారు. రాజ్యాంగంలో ప్రతీ ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు కాపాడాలని, కానీ చట్టసభల్లో ఇలా జరగటం దురదృష్టకరం అని మండలి విపక్షనేత బొత్స పేర్కొన్నారు. సభలో నారా లోకేష్ మమ్మల్ని ఎవరేం పీకుతారు అన్నారు. వాళ్ళ వ్యవహారశైలి అలాగే ఉంది. మాజీ ముఖ్యమంత్రి అన్నా గౌరవం లేదు, సినీ పరిశ్రమకు చెందిన మాజీ కేంద్ర మంత్రి అన్న గౌరవం లేదు. బాలకృష్ణ పెద్ద పూడింగి అనుకుంటున్నారు. ఏం చూసి మీ అహంభావం. వాళ్ళ పార్టీ నుంచి ఇంతవరకు వివరణ లేదు. స్పీకర్ చాలా పెద్ద మాటలు మాట్లాడుతాడు.. ఎందుకు స్పందించలేదు. ఒక మాజీ సీఎం, చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని అవమానిస్తే పట్టించుకోరా?. మేం కేవలం సభా సంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాం. చిరంజీవికి అవమానిస్తే జనసేన ఎందుకు స్పందించలేదనేది మాకు అనవసరం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని బొత్స అన్నారు. శాసనసభ, మండలిని ఏ ప్రభుత్వం కూడా స్వప్రయోజనాల కోసం చూడలేదు.

## సినిమా టికెట్లపై
## ద్వంద్వ వైఖరి ఏమిటి?




- జీవో 120ని ప్రభుత్వమే ఉల్లంఘిస్తే ఎలా?
- మెమోలతో టికెట్ ధరలను ఎలా పెంచుతారు?
- ఓజీ' వ్యవహారంలో హైకోర్టు ఆగ్రహం
- తదుపరి విచారణ అక్టోబర్ 9కి వాయిదా
- అప్పటివరకు సింగిల్ జడ్జి ఉత్తర్వుల పొడిగింపు

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

**అప్రమత్తం అయిన ప్రభుత్వం- అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్**

హైదరాబాద్,**(తరంగాలు)** :రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను



ఆదేశించారు.భారీ వర్షాలపై ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శు క్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,

మిగతా 2లో

## బ్రాండెడ్, పేటెంట్ ఔషధాలపై
# 100% టారిఫ్

- అక్టోబరు1 నుంచి అమలు: డొనాల్డ్ ట్రంప్
- తగ్గిన పలు ప్రముఖ ఫార్మా కంపెనీల షేర్ల విలువ
- ఈ సుంకాల పెంపు జనరిక్ ఔషధాలపైన కాదు
- భారతీయ కంపెనీలపై ప్రభావం తక్కువే
- ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయెన్స్ ప్రకటన



వాషింగ్టన్, (తరంగాలు)
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి సుం కాల కత్తి ఝుళిపించారు. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై 100శాతం, కిచెన్ క్యాబినెట్లు, బాత్‌రూమ్ వ్యానిటీ (సింక్, దాని కింద ఉండే స్టోరేజీ క్యాబినెట్)లపై 50%, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై (కుషన్ ఉన్న సోఫాలు/కుర్చీల వంటివి) 30%, హెవీ ట్రక్కులపై 25% దిగుమతి సుంకాలు విధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సుంకాల గురించి ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' పోస్టు ద్వారా వెల్లడించారు.

మిగతా 2లో

## మంత్రులు, అధికారులు న్యాయం చేయరు

- నా ఫోన్ కాల్స్ కూడా ఎవరూ లిఫ్ట్ చేస్తలేరు
- 'చిన్న'బుచ్చుకున్న ప్రభుత్వంలోని పెద్ద నేత
- డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులతో చిట్‌చాట్
- ఇదీ నిరుద్యోగ టీచర్ అభ్యర్థులకు కీలక నేత సలహా.

హైదరాబాద్, సెప్టెంబర్ 26 **(తరంగాలు)**
'ఒక్కరూ ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేస్తలేరు. వీళ్లు మీకు న్యాయం చేయరు. అవసరమైతే సీఎం రేవంత్‌రెడ్డినే కలవండి. ఆయనకే చెప్పుకోండి. అప్పుడైనా మీకు న్యాయం జరుగుతుందేమో చూద్దాం?' ఇదీ నిరుద్యోగ టీచర్ అభ్యర్థులకు ప్రభుత్వంలోని కీలక నేత ఇచ్చిన సలహా. 24 గంటలకు మా తలుపులు తెరిచే ఉంటాయన్న ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజాపాలనలో బాధితులకు సాక్షాత్తు ప్రభుత్వంలోని పెద్దలు ఇలాంటి



సలహాలు ఇవ్వడమేంటని ఉద్యోగ అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు.లెక్కచేయని అధికారులు ఉపాధ్యాయ ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత సలహా ఇచ్చింది ఎవరోకాదు. క్యాబినెట్ ర్యాంక్ హోదాలో గల ప్రభుత్వ ప్రతినిధి. రాజకీయాల్లో చాలా సీనియర్.

మిగతా 2లో

# రుణ భారాన్ని రాష్ట్ర ప్రజలపై ఎందుకు మోపినట్టు?

(మొదటి పేజి (తరువాయి)

నాలోచిత చర్యలతో రాష్ట్ర ప్రజలపై ఒకరోజే ఏకంగా రూ.15 వేల కోట్ల అప్పుల భారం పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఏం చేసినా దాని వెనుక ఒక సీమ్, ఒక సామ్ ఉంటుందని ఆరోపించారు.
ఈ నిర్ణయంలో పారదర్శకత లేదని, కనీసం క్యాబినెట్‌సబ్ కమిటీ కూడా వేయలేదని, క్యాబినెట్‌లో చర్చించలేదని తెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. తాము రూ.20 వేల కోట్ల ఆస్తిని సృష్టించి చేతిలో పెడితే సీఎం రేవంత్‌రెడ్డి రూ.15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దడాన్ని చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, జీవన్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, పార్టీ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎల్‌అండ్‌టీ సంస్థ నిష్క్రమణ వెనుక ఉన్న కుట్రలు, ప్రభుత్వ వైఫల్యాలను పూసగుచ్చినట్టు వివరించారు.కోచ్‌లు సరిపోనంతగా అభివృద్ధి చేశాం ముఖ్యమంత్రి వ్యక్తిగత కక్ష సాధింపు, అహంకారపూరిత,

నియంతృత్వ పోకడల కారణంగానే ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో నుంచి అర్ధాంతరంగా వైదొగాల్సి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ విషయంలో బీఆర్‌ఎస్‌ను బద్నాం చేసే అవకాశం ఇవ్వకుండా, తామే ఫ్రీగా మరమ్మతులు చేస్తామని ఎల్‌అండ్‌టీ సంస్థ ముందుకురావడమే రేవంత్‌రెడ్డికి కంటగింపుగా మారిందని, అప్పటి నుంచే ఆ సంస్థపై కక్షగట్టి వేధించి రాష్ట్రం విడిచి వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. ‘2014లో మేము అధికారంలోకి వచ్చే నాటికి మెట్రో పనులు కేవలం 20-25 శాతం మాత్రమే పూర్తయ్యాయి. రాష్ట్ర విభజనతో రైడర్ షిప్ తగ్గుతుందని ఎల్‌అండ్‌టీ సంస్థ ఆందోళన చెందితే స్వయంగా కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు.

ప్రజా రవాణా ప్రాముఖ్యత తెలిసిన వ్యక్తిగా, హైదరాబాద్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని భరోసా ఇచ్చి పనులను పరుగులు పెట్టించారు. కేవలం మూడేండ్లలోనే 2017 నవంబర్ 29న ప్రధాని మోదీ చేతుల మీదుగా మొదటి దశను ప్రారంభించాం. కరోనా కష్టకాలంలోనూ సంస్థ నష్టాల్లో ఉన్నదని భయపడితే కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. రూ.3,000 కోట్ల వడ్డీలేని రుణం (సాఫ్ట్ లోన్) మంజూరు చేసి, అందులో 900 కోట్లు విడుదల చేసి మెట్రోను కాపాడారు. మా ప్రభుత్వ హయాంలో రోజుకు 5 లక్షల మంది ప్రయాణించే స్థాయికి, పీక్ అవర్స్‌లో కోచ్‌లు సరిపోనంతగా మెట్రోను అభివృద్ధి చేశాం. 69 కిలోమీటర్ల లైన్ పూర్తిచేసి, దేశంలోనే ఢిల్లీ తర్వాత రెండో అతిపెద్ద మెట్రో నెట్‌వర్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాం. కాంగ్రెస్ హయాంలో ఆవాస హోటల్ వరకే ఉన్న మెట్రోలైన్‌ను, లక్షలాది ఐటీ ఉద్యోగులు పనిచేసే మైండ్‌స్పేస్ వరకు పొడిగించి, సైవాక్‌లు నిర్మించి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాం’ అని కేటీఆర్ వివరించారు.

### 400 కి.మీ. మెట్రో విస్తరణకు ప్రణాళికలు

హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించినట్టు కేటీఆర్ చెప్పారు. ‘మేము అధికారం నుంచి దిగిపోయే నాటికే 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించాం. ఓఆర్ఆర్ చుట్టూ 160 కి.మీ., భువనగిరి, సంగారెడ్డి, షాద్‌నగర్, కడ్తాల్ వరకు విస్తరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపాం. అత్యంత కీలకమైన మైండ్ స్పేస్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోకు టెండర్లు పూర్తిచేసి, కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేయించాం. భూసేకరణ అవసరం లేకుండా, పిల్లర్లు లేకుండా భూమ్మీదనే నిర్మించేలా దీనిని డిజైన్ చేశాం. కానీ, రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే తీసుకున్న మొదటి అనాలోచిత నిర్ణయం ఎయిర్‌పోర్ట్ మెట్రో రద్దు. నా భూములు ఉన్నాయని, బీఆర్‌ఎస్ నేతలకు లబ్ధి చేకూరుతుందని పిచ్చిపిచ్చి ఆరోపణలతో ప్రాజెక్టును రద్దుచేసి ఎల్‌అండ్‌టీపై మొదటి దెబ్బ వేశారు. అప్పటి నుంచే సీఎంకు, ఆ సంస్థకు మధ్య పంచాయితీ మొదలైంది’ అని కేటీఆర్ తెలిపారు.

### ఎల్‌అండ్‌టీ ఎందుకు పోయిందో చెప్పాలి

పెట్టుబడులకు స్వర్గధామమైన తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక ప్రతిష్ఠాత్మక సంస్థ ఎందుకు పారిపోయిందో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్‌చేశారు.‘మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి భారం పడకుండా తమ సొంత ఖర్చులతో రిపేర్ చేస్తామని ఎల్‌అండ్‌టీ సంస్థ ముందుకొచ్చింది. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని బద్నాం చేద్దామనుకున్న రేవంత్‌రెడ్డి ప్రచారానికి ఇది గండికొట్టింది. తమ రాజకీయ లబ్ధికి ఎల్‌అండ్‌టీ సహకరించలేదనే కోపంతో సీఎం ఆ సంస్థపై పగబట్టారు. అకడి నుంచి ఎయిర్‌పోర్ట్ మెట్రో వరకు ప్రతి విషయంలో ఆ సంస్థను వెంటాడి, వేధించారు. నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో టెండర్ వేసిన ఎల్‌అండ్‌టీకి క్వాలిఫికేషన్ లేదని చెప్పి, తన అనుచరుడైన బాంబులేటి శ్రీనివాస్‌రెడ్డి సంస్థకు పనులు కట్టబెట్టారు.
మేడిగడ్డ కూలిపోయిందని చెప్పకుంటే బ్లాక్ లిస్టులో పెడతా? అని బెదిరించారు. ఈ కక్ష సాధింపు చర్యలు భరించలేకే 2070 వరకు లీజు ఉన్న ఎల్‌అండ్‌టీ సంస్థ రాష్ట్రం నుంచి వాకౌట్ చేసింది. తెలంగాణ రైజింగ్ అని చెప్పుకొనే సీఎం.. పెట్టుబడులకు స్వర్గధామమైన రాష్ట్రం నుంచి ఒక ప్రతిష్ఠాత్మక సంస్థ ఎందుకు పారిపోయిందో సమాధానం చెప్పాలి’ అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే సిగ్గు పడుతున్నాం

(మొదటి పేజి (తరువాయి)

చంద్రబాబు నాయకత్వంలో ఉభయ సభలను తమ జేబు సంస్థగా చూస్తున్నారు. మండలి సభ్యులకు రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులు ఇవ్వటం లేదు. మండలి చైర్మన్ కు కూడా ప్రోటోకాల్ కూడా ఇవ్వటం లేదు. మండలిలో ఇదే అంశంపై ప్రశ్నిస్తే సమాధానం లేదు. నిన్న అసెంబ్లీ సముదాయంలో ఒక బిల్డింగ్ ప్రారంబించారు. ఆ శిలాఫలకాల మీద వాళ్లకు సంబంధించిన ముఖ్యుల పేర్లు వేయించారు, ఎక్కడా చైర్మన్ పేరు లేదు. వీరికి రాజ్యాంగ వ్యవస్థల మీద గౌరవం లేదు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు లోక్ సభ స్పీకర్ వచ్చారు. ఆ కార్యక్రమానికి స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, కౌన్సిల్ డిప్యూటీ- స్పీకర్ లకు ఆహ్వానించారు. కనీసం సంప్రదాయం ప్రకారం అయినా గౌరవించాలి. జీవో 59 ప్రకారం మండలి చైర్మన్ ను ఆహ్వానించాలి. ప్రయారిటీ- ఆఫ్ ఆర్డర్ ప్రకారం రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తున్నారు. ఇది జేబు సంస్థా లేక టీ-డీపీ ఆఫీసా. అసెంబ్లీని రాజకీయాలకు వాడుకోవటాన్ని ఖండిస్తున్నాం. సభ్యులకు పెట్టిన క్రీడా పోటీ-ల్లో కూడా చైర్మన్ ను గౌరవించలేదు. దీనికి ఎవరు బాధ్యులు అని సీఎం సమాధానం చెప్పాలి. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. దేవాలయం లాంటి ప్రాంగణాన్ని కాపాడుకోవాలి. ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు నిరసనలు కొనసాగుతాయని బొత్సహెచ్చరించారు.

## చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

నల్లగొండ,సెప్టెంబర్26 రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణలో తొలి భూపోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ 130వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో నాగర్జున సాగర్ రోడ్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర సక్సేనా. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడరు.


## కెసిఆర్‌కు రుణపడి ఉంటా : మాగంటి సునీత



హైదరాబాద్,సెప్టెంబర్26 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీతను గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరైనా టికెట్ ఆశించవచ్చని... కానీ తనమీద నమ్మకంతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే తనను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇలాంటి
పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ- చేయాల్సి వస్తోందని ఎప్పుడూ అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మాగంటి సునీత. తన భర్త మాగంటి గోపీనాథ్ పోటీ- చేసినప్పుడు బ్యాగ్రౌండ్ వర్క్ చేశానే తప్పా... బయటకు రాలేదని చెప్పుకొచ్చారు. తన భర్త గోపీనాథ్ మరణాన్ని ఇప్పటికీ జూబ్లీహిల్స్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలకు గోపీనాథ్ పెద్ద కొడుకుగా ఎప్పుడూ అందుబాటు-లో ఉండేవారని స్పష్టం చేశారు. పార్టీలో అందర్నీ కలుపుతూ ముందుకు వెళ్తానని వెల్లడించారు. బీఆర్‌ఎస్ నాయకత్వం మద్దతుతోనే ఇక్కడి వరకూ వచ్చానని క్లారిటీ- ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ను తన భర్త గోపీనాథ్ పటిష్టంగా తయారు చేశారని మాగంటి సునీత పేర్కొన్నారు.

## బ్రాండెడ్, పేటెంట్ ఔషధాలపై 100% టారిఫ్

(మొదటి పేజి (తరువాయి)



“అక్టోబరు 1 నుంచి.. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మా ఉత్పత్తులపై 100శాతం సుంకం విధిస్తున్నాం” అని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులన్నీ విదేశాల నుంచి అమెరికాను వరదలా ముంచెత్తుతున్నాయని.. ఇది చాలా అన్యాయమని.. అమెరికా జాతీయ భద్రతను కాపాడుకోవడం కోసం, ఇతర కారణాలరీత్యా, అమెరికా తయారీ రంగాన్ని రక్షించుకోవడానికే వాటిపై సుంకాలు విధిస్తున్నానని పేర్కొన్నారు. అమెరికాలో తయారీ ప్లాంట్లను నిర్మిస్తున్న కంపెనీలకు (నిర్మాణం మొదలుపెట్టినవి/ఇప్పటికే జరుగుతున్నవి) ఈ సుంకాలు వర్తించవని ట్రంప్ తెలిపారు. ఇప్పటికే అమెరికాలో ఫ్యాక్టరీలు నిర్మించిన కంపెనీలకు ఈ సుంకాలు వర్తిస్తాయా? లేదా అనే అంశంపై స్పష్టత లేదు.

## సినిమా టికెట్లపై ద్వంద్వ వైఖరి ఏమిటి?

హైదరాబాద్, సెప్టెంబర్ 26 రాష్ట్రంలో కొత్త సినిమా విడుదలయ్యే ప్రతిసారీ టికెట్ ధరల పెంపుపై కేసులు దాఖలవడాన్ని, టికెట్ ధరలను పెంచే అధికారం తమకు ఉన్నదని ప్రభుత్వం చెప్పడాన్ని హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. సినిమా టికెట్ ధరలను నియంత్రిస్తూ జీవో 120 జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వమే మళ్లీ మెమోల ద్వారా టికెట్ ధరల పెంపునకు ఎలా అనుమతిస్తుందని నిలదీసింది. ఇలా ఎన్నాళ్లు దాగుడుమూతల ధోరణిని అవలంభిస్తుందని ప్రశ్నించింది. టికెట్ ధరలను నియంత్రించిన ప్రభుత్వమే అందుకు విరుద్ధంగా మెమోలు జారీచేసేందుకు ఉన్న చట్టబద్ధతపై సమగ్ర విచారణ జరిపి, తుది ఉత్తర్వులు జారీచేయాల్సి ఉన్నదని తేల్చి చెప్పింది. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ‘ఓజీ’ సినిమా బెనిఫిట్ షోతోపాటు రెగ్యులర్ షోల టికెట్ ధరలను పెంపునకు అనుమతిస్తూ ఈ నెల 19న ప్రభుత్వం జారీచేసిన మెమో అమలును నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది.
%ూణఎజు=ుxూజువీజుచీ

ుఎష్ట్ర ర్శీఎ జఱఎవశీ 3 5ఖీఎఎ25ుఎష్ట్ర ర్శీఎ జఱఎవశీ 3 5ఖీఎఎ25

%ఈ మెమోను జారీచేసేటప్పుడు జీవో 120 గురించి ఎందుకు ప్రస్తావించలేదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు ద్వంద్వ వైఖరితో ఉన్నప్పుడు కోర్టులు చూస్తూ ఊరుకోబోవని తేల్చి చెప్పింది. అందుకే ‘ఓజీ’ సినిమా టికెట్ ధరల పెంపును నిలిపివేస్తూ ఈ నెల 24న సింగిల్ జడ్జి జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను అక్టోబర్ 9న జరిగే తదుపరి విచారణ వరకు పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ ‘ఓజీ’ నిర్మాతతోపాటు ఆ చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై గురువారం ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను ఈ నెల 26 వరకు సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంపై మరోసారి విచారణ చేపట్టి ఉత్తర్వులు జారీచేయాలంటూ పిటిషన్‌ను తిరిగి సింగిల్ జడ్జికే బదిలీ చేసింది.

## రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

### రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

అలహాబాద్,సెప్టెంబర్26:సిక్కుల గురించి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిటిషన్ ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. ఈ కేసులో రివిజన్ పిటిషన్ స్వీకరించిన వారణాసి స్పెషల్ కోర్టు ఉత్వర్తులను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసులో విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ 2024లో అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదం అయ్యాయి. భారతదేశంలోని సిక్కులు తలపాగాలు లేదా కారా ధరించడానికి అనుమతి లేదని, గురుద్వారాలలోకి ప్రవేశించడానికి కూడా అనుమతి లేదని ఆయన చేసిన వ్యాఖ్యలపై పిటిషన్ దాఖలైంది. సిక్కులకే కాకుండా ఇండియాలో అన్ని మతాల ప్రజలకు స్వేచ్ఛగా తమ మతాన్ని అనుసరించే అవకాశం లేదని ఆయన వర్జీనియాలో ఓ మీటింగ్ సందర్భంగా అన్నారు.



రాహుల్ వ్యాఖ్యలపై 2024 నవంబర్ 28న దాఖలైన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు (ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు) విచారణ తర్వాత కొట్టివేసింది. దీంతో నాగేశ్వర్ మిశ్రా అనే వ్యక్తి వారణాసి సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రివిజన్ పిటిషన్ ను స్వీకరించేందుకు 2025 జూలై 21 స్పెషల్ కోర్టు అంగీకరించింది. దీంతో స్పెషల్ కోర్టు ఉత్తర్వులను రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టులో సవాలు చేశారు. ఇరు వైపుల వాదనలు విన్న తర్వాత సెప్టెంబర్ 3న తీర్పును రిజర్వ్ చేసింది కోర్టు. లే-టె-స్టుగా రాహుల్ పిటిషన్ ను అలహాబాద్ హైకోర్టు రిజెక్ట్ చేయడంతో ఆయనపై విచారణ వేగవంతం కానుంది.

## మంత్రులు, అధికారులు న్యాయం చేయరు

గతంలో మంత్రిగానూ పనిచేశారు. అయితే ప్రభుత్వంలో కీలకంగా ఉన్నా ఆయన్ను ప్రభుత్వ అధికారులు లైట్ తీసుకుంటున్నారు. ఏ మాత్రం గౌరవించడంలేదు. ఐఏఎస్‌ల నుంచి మొదలు.. కింది స్థాయి అధికారుల వరకు సీనియార్టీకి, హొదాకు విలువనివ్వడంలేదు. ఆయన ఫోన్‌చేస్తే లిఫ్ట్ చేయడంలేదు. కనీసం సమాధానం చెప్పడంలేదు. తర్వాతైనా స్పందించారా? ఫోన్ చేస్తారా? అంటే అదీ లేదు. ఇదీ సీనియర్ నేత వ్యవహారశైలి. ప్రభుత్వంలో కీలక పోస్టులో ఉన్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఫలితంగా అసహనానికి లోనయ్యారు. శుక్రవారం ఆయన ‘చిన్న’ బుచ్చుకున్నారు. ఆగ్రహంతో కొన్ని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### ఫోన్‌చేస్తే స్పందిస్తే ఒట్టు

డీఎస్సీ క్రీడా కోటా బాధితులు కొందరు శుక్రవారం బేగంపేటలోని మహాత్మా జ్యోతిబాపూలే భవన్‌లో ప్రతినిధులు, అధికారులను కలిసి పిటిషన్లు సమర్పించారు. స్పోర్ట్స్ కోటా టీచర్ రిక్రూట్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయని, అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారని మరోసారి ఫిర్యాదుచేశారు. రీవెరిఫికేషన్ ఫలితాల కోసం 9 నెలలుగా తమ గోడును పట్టించుకోకపోవడం ఆవేదన వ్యక్తంచేశారు. క్యాబినెట్ ర్యాంక్ గల ప్రతినిధి.. అభ్యర్థుల వద్దకు వచ్చి సమస్యపై ఆరా తీశారు. దీంతో సదరు నేత పీఏ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండీకి ఫోన్ చేయగా, తాను విమానాశ్రయంలో ఉన్నానని చెప్పి ఫోన్ కట్‌చేశారట. ఆ తర్వాత పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌కు ఫోన్‌చేయగా, లిఫ్ట్‌చేయలేదట. ఆ తర్వాత విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్యకు ఫోన్ చేసినా స్పందించలేదట. దీంతో చిర్రెత్తుకొచ్చిన సదరు నేత ఏకంగా మంత్రి వాకిటి శ్రీహరికి ఫోన్‌చేయగా ఆయన కూడా స్పందించలేదట. ఆ తర్వాత మంత్రి పీఏకు ఫోన్‌చేసినా ఫలితం లేదట.

# 28న చలో మానుకోట సభను విజయవంతం చేద్దాం

**నర్సంపేట లంబడి జాయింట్ యాక్షన్ కమిటీ డివిజన్ కో కన్వీనర్ తేజావత్ వాసునాయక్,ఖానాపూర్ మండల అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్**



నర్సంపేట, సెప్టెంబర్ 26, తరంగాలు :28న చలో మానుకోట సభను విజయవంతం చేయాలని నర్సంపేట లంబడి జాయింట్ యాక్షన్ కమిటీ డివిజన్ కో కన్వీనర్ తేజావత్ వాసునాయక్,ఖానాపూర్ మండల అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. భారతదేశంలో అతిపెద్ద గిరిజన పార్లమెంట్ కేంద్రమైన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ సభ జరుగనుంది. ఈ సభకు నలుమూలల నుండి తండాల నుండి తండోపతండాలుగా చీమలదండు లా స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మరియు సోయిలేని సోయం బాబురావు ఇద్దరు కలిసి లంబాడీలు ఎస్టీలు కాదు అని చెప్పి సుప్రీంకోర్టులో వీరిని తొలగించాలని స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని యావత్ భారత దేశంలోని బంజారా సమాజమంతా తిప్పి కొట్టాలన్నారు.మేము కాదు వలసవాదులం మీరు జార?ండ్ నుండి చత్తీస్గడ్ నుంచి వేలాదిమంది ప్రతి సంవత్సరం వయా భద్రాచలం మరొకవైపు ఎటునగరం ద్వారా అక్రమంగా చొరబడ్డారు. ఖబర్దార్ వెంకట్రావు,సోయం బాబురావు లంబాడీల మీద లేనిపోని మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదు. ఇకనైనా తన బుద్ధి మానుకొని నువ్వు సుప్రీంకోర్టులో పెట్టిన కేసును వెంటనే విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.అందుకే 28న జరిగే సభ ఈ దేశానికి దిక్సూచి కావాలని యావత్ బంజారా లంబాడి సమాజమంతా ధైర్యంగా ఉండి ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అందుకే మన బలం ఎంతో కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీంకోర్టుకు, రాష్ట్రపతికి తేలవడం కోసం సభ నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా సద్ది బువ్వ కట్టుకొని స్కూటర్ల మీద, బస్సులలో, రిక్షాలలో, టాటా ఏసీలలో, డీసీఎంలలో భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# సిబ్బంది జాగ్రత్త మన భాధ్యత మరింత పెరిగింది

**ఓబులాపూర్ సబ్ స్టేషన్లో 5ఎంవిఏ పిటిఆర్ ప్రారంభించిన డిఈ**



జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 26,(తరంగాలు): మండల పరిధిలోని 33/11కేవి ఓబులాపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో 5ఎంవిఏ సామర్థ్యం కలిగిన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై.రాంబాబు ఈసందర్బ ంగా వారు మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని జాఫర్గడ్ మండలం ఓబులాపూర్ గ్రామంలో ఉన్న 33/11కేవి విద్యుత్ ఉప కంద్రంలో ఇంతకుముందు ఉన్న 8ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ కు అనుసంధానంగా మరో 5ఎంవిఏ సామర్థ్యం కలిగిన అదనపు పిటిఆర్ ఏర్పాటు చేశామని దీనివల్ల ఓబులాపూర్ తో పాటు తమ్మడపల్లి(జి),ముగ్దుమ్ తండా పరిసర ప్రాంతాల్లో శాశ్వతంగా లో ఓల్టేజ్,ఓవర్లోడ్ సమస్యను నివారించామని చెప్పారు.స్టేషన్ ఘనపూర్ మునిసిపల్ కేంద్రంతో పాటు,డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నిరంతరాయ సరఫరా ఇవ్వాలానే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామని ఇప్పటివరకే విద్యుత్ సమస్యలు చాలా వరకు నివారించగలిగామని ఇంకా పనులు జరుగుతున్నాయని అన్నారు ఈమధ్య మన బాధ్యత మరింత పెరిగిందని విద్యుత్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఈకార్యక్రమంలో ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పి.రణధీర్ రెడ్డి,ఏడిఈ/టిఆర్ఈ శ్రీధర్,ఏఈ జాఫర్గడ్ కే.విశ్వసాహితీ,ఏఈ/టిఆర్ఈ కుమారస్వామి,సబ్ ఇంజనీర్ డి.వరుణ్ మరియు సిబ్బంది ఫోర్మెన్ ఆచారి,లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ గుర్రకుమార్,బానోత్ వాసు ఆర్టిజన్ పిట్టల అశోక్,గుత్తేదార్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న సింగపురం ఇమ్మానియేల్ రాజ్



జఫర్గడ్ ప్రతినిధి,సెప్టెంబర్ 26, (తరంగాలు):ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో అనంత భద్రకాళి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రుల ఉత్సవాలకు హాజరైన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరలి తనయుడు సింగపురం ఇమ్మానియేల్ రాజువారితోపాటు ధర్మసాగర్ మండల కోఆర్డినేటర్ కొత్తపల్లి బిక్షపతి ,

జనగాం జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య , స్టేషన్ ఘనపూర్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సింగపురం దయాకర్ , కరుణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

# పండుగ సంస్కృతులను కాపాడుకోవాలి

జఫర్గడ్ ప్రతినిధి సెప్టెంబర్ 26 (తరంగాలు): పండుగ సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకుంటూ నేటి తరాలకు వాటి విశిష్టతల గురించి తెలియచెప్పాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని జనగాం జిల్లా ఆర్యవైశ్య యువజన మహాసభ అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ,

మహిళా సంఘం అధ్యక్షురాలు మాధంశెట్టి వరూధుని పేర్కొన్నారు.జఫర్ గడ్ మండల ఆర్య వైశ్య సంఘం,మహిళా సంఘం గురువారం రాత్రి పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రమోద్ కుమార్ ,వరూధుని వీరిరువురు మాట్లాడుచూ ప్రకృతిని పూజించడం భారతీయుల సంస్కృతీ అని, పకృతిలో భాగమైన పూలను పూజించడం మన తెలంగాణ సంస్కృతి అని వివరించారు. మనం జరుపుకునే పండుగల వెనుక ఉన్న పరమార్ధం నేటి యువతకు తెలియజెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘం పెద్దఎత్తున బతుకమ్మ సంబురాలను నిర్వహించడంపై నిర్వాహకులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో గన్ను నర్సింహులు,అనూజ, ఆర్యవైశ్య సంఘం మండల శాఖ నాయకులు అంచూరి యుగందర్ , దాంశెట్టి సోమన్న,ఇమ్మడి అశోక్ ,గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ ,అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య,దొడ్డ ఉమ తదితరులు పాల్గొన్నారు.విజేతలకు వెండి బతుకమ్మల ప్రధానం

అందంగా ముస్తాబు చేసిన బతుకమ్మలకు నిర్వాహకులు వెండి బతుకమ్మలను,పట్టుచీరలను బహుకరించారు.ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులనుశిరీష,స్వాతి,రమ్యలు వెండి బతుకమ్మ ప్రతిమలను గెలుచుకోగా కన్సోలేషన్ బహుమతుల కింద మరో పదిమంది మహిళలు పట్టుచీరలను గెలుచుకున్నారు.



# పంచాయతీ ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా నిర్వహించాలి

**రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సమీక్షా సమావేశం**

నల్గొండ ఆర్సీ, సెప్టెంబర్ 26, తరంగాలు: నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో కోరారు.శుక్రవారం ఉదయాదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికలపై స్టేజి 1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రెటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.ఎన్నికలలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, రాజ్యాంగబద్ధంగా నిర్వహించే ఎన్నికలలో తప్పులు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ప్రతి ఉద్యోగి ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేయాల్సి ఉంటుందని, అందువల్ల తప్పులు జరగకుండా ఎన్నికల సంఘం జారీచేసిన హ్యాండ్ బుక్ ను, ఇతర నియమ, నిబంధనలను పూర్తిగా చదవడమే కాకుండా, ముఖ్యమైన అంశాలను మార్కు చేసుకోవాలన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలో రీపోల్ అన్నది లేకుండా చూడాలని ,అన్ని పోలింగ్



కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. విధుల నిర్వహణలో అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు, ఇతర మౌలిక వసతులు ఉండాలన్నారు .ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున ఎన్నికల విధులకు నియమించే ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు



కల్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టి ఏ, డి ఏ లు సైతం చెల్లించడం జరుగుతుందని, అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి గ్రామప చాయతీ ఎన్నికలను జిల్లాలో విజయవ ంతంగా నిర్వహించాలని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పం చాయతీ అధికారి వెంకయ

్య, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు ఉన్నారు.

# అమ్మ వారి చల్లని చూపు కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలి

సెప్టెంబర్ 26 తరంగాలు ప్రతినిధి తలకొండపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినదుర్గామాత దర్శించుకున్నతలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డికిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డి .మోహన్ రెడ్డి తలకొండపల్లి లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలోకలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు వ ా ట ్ల ా డ ు త ా బ ్ క ి ్ర శ ద ్ధ ల తో దేవినవరాత్రిఉత్సవాలువైభవం ాజరుగుతున్నాయని, అమ్మ వారి చల్లని చూపు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజాలందరిపై ఉండాలని అన్నారు. గ్రామదేవతలను పూజించడం, ఆరాధించడం మన హిందూ సంస్కృతి ఆనవాయితీని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ఆరాధించాలని, నేటి తరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ ధర్మాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. తదానంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణు రెడ్డి యాదయ్య చెన్నకేశవులు పుట్ట పాండు మీసేవ మల్లేష్ నర్సింహారెడ్డి రాజేందర్ నాయక్ శివకుమార్ గౌడ్



బొల్లా యాదిగిరి శేఖర్ ప్రవీణ్ రెడ్డి పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఇవ్వాలి

**వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్**

వరంగల్ ప్రతినిధి,సెప్టెంబర్ 2025,తరంగాలు: పండుగ అడ్వాన్స్ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఇవ్వాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేస్తూ డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయంలో సూపరిండెండెంట్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ లక్షల రూపాయల జీతం పొందే పర్మినెంట్ కార్మికులకు రూ. 25 వేల దసరా అడ్వాన్స్ ఇస్తున్నప్పుడు, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీసం రూపాయలు రూ.20 వేల దసరా పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పర్మినెంట్ ఉద్యోగులకు అడ్వాన్స్ ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, వారికి రూ.50 వేలు చెల్లించాలని కూడా కోరుతున్నామని చెప్పారు. ప్రతి సంవత్సరం పర్మినెంట్ ఉద్యోగులతో కలిసి శ్రమించి ఎన్ హెచ్ ఎం సంస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విస్మరించడం తగదని పేర్కొన్నారు. వారికి కూడా పండుగ ఉంటుందని ప్రభుత్వం గుర్తించాలని, వారికి కూడా రూపాయలు 20 వేల దసరా అడ్వాన్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం స్కీము లో పనిచేస్తున్న వారందరితోపాటు డైస్, రేడియాలజిస్ట్ వారికి కూడా నూతన జీవో ప్రకారం కాకుండా పాత జీవో



ప్రకారము పిఆర్సి కలిపి జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ పటేల్, జిల్లా అధ్యక్షులు జన్ను కోర్నల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
శనివారం 27-9-2025

## నమ్ముకున్న కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటాం

సింగపురం ఇమ్మానియేల్ రాజ్



జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 26,(తరంగాలు):నమ్ముకున్న కార్యకర్త కుటుంబాలను ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా తనయుడు యువనాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ అన్నారు. చిల్పూర్ మండలం నస్కల్ గ్రామంలో టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్న చిల్పూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చాగంటి మణి ని పరామర్శించి బాగోగులు తెలుసుకున్నారు. వారితోపాటు ధర్మసాగర్ మండల కోఆర్డినేటర్ కొత్తపల్లి బిక్షపతి , జనగాం జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య , స్టేషన్ ఘనపూర్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సింగపురం దయాకర్ , కరుణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.ద

## ఖమ్మం తెలంగాణ భవన్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్ 26(తరంగాలు) ఖమ్మం : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో అక్షరాలా చిరస్మరణీయంగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్,సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించినారు.అనంతరం ఐలమ్మ జీవిత విశేషాలను వివరిస్తూ,సామాజిక న్యాయ సాధనలో ఆమె పాత్రను గుర్తు చేస్తూ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు.ఐలమ్మ సేవలను స్మరించుకుంటు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ వెట్టి చాకిరి వ్యతిరేకంగా,భూమి హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా యోధురాలు.ఐలమ్మ ధైర్యం,త్యాగం,ప్రజాస్వామ్య విలువల పట్ల ఐలమ్మ నిబద్ధత ఈ తరం నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఐలమ్మను స్మరించుకోవడం అంటే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గౌరవించడమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,పగడాల నాగరాజు,మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్,బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు,మేకల సుగుణారావు,వుబ్బలపల్లి నిరోషా,ఉద్యమకారులు పగడాల నరేందర్,నెమలికొండ వంశీ,ఆసిఫ్ అహ్మద్,నాగుల్ మీరా,నాయకులు వెంకట్,ఉస్మాన్,యలమద్ది రవి,షేక్ షకీన,ఇంటి మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రగతి నివేదిక పత్రిక ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.26, తరంగాలు:

ఆర్టీసీ యాత్ర దానం కార్యక్రమానికి దాతలు సహకరించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.శుక్రవారం కేసముద్రం వ్యవసాయం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆర్టీసీ ప్రగతి నివేదిక పత్రికలను కేసముద్రం మండల నాయకులు,ఆర్టీసీ టూర్ ప్యాకేజ్ ఆఫీసర్ ఎం.ఆర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ...టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు మానుకోట డిపో మేనేజర్ కళ్యాణి ఆధ్వర్యంలో చేపడుతున్న ఆర్టీసీ యాత్ర దానం కార్యక్ర మానికి స్వచ్ఛంద సేవా సంస్థలు,సంఘ సేవకులు,లయన్స్, రోటరీ క్లబ్ వారు సహకరించి పేద ప్రజలు,

# ప్రభుత్వ నిర్లక్ష్యం ఐలమ్మకు అవమానం

- ఐలమ్మ జయంతిన మంత్రులు,ప్రజాప్రతినిధులు పాల్గొనకపోవడంపై ఆగ్రహం
- కేసీఆర్ నాయకత్వంలో పోరాటయోధుల విగ్రహాలకు,అధికారిక గౌరవం దక్కింది
- బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు



ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్ 26(తరంగాలు) ఖమ్మం: పోరాడి సాధించుకున్న తెలంగాణలో పోరాట యోధులు,ప్రాణ త్యాగం చేసిన వీరులకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అవమానం జరిగిందని బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు మండిపడ్డారు.సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో ఆమె విగ్రహం వద్ద నివాళులు అర్పించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను అధికారులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది.కలెక్టర్ వచ్చాకే మీరు దండలు వేయాల%శీ%టూ అధికారుల నిరంకుశ వైఖరిపై నగర బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.కలెక్టర్ కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు నిర్ణయించి 11 గంటలైనా రాకపోగా,తమను అడ్డుకోవడం బలహీన వర్గాల ఆత్మగౌరవానికి భంగమని విమర్శించారు.తరువాత బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,నేతలు బిచ్చాల తిరుమలరావు,మేకల సుగుణరావు,షకినా తదితరులు మాట్లాడుతూ...తెలంగాణ సాధించిన తర్వాత బలహీన వర్గాల పోరాటయోధుల జయంతి,వర్ధం తులను అధికారికంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని గుర్తు చేశారు.తెలంగాణలో వీరులు, వీరవనితల చరిత్రలను వెలికితీసి ప్రతి జిల్లాలో విగ్రహాలను ఏర్పాటుచేసి వారి జయంతులను వర్ధంతులను ఘనంగా, మహానాయకుడు మా కెసిఆర్ అన్నారు.కేసీఆర్ నాయకత్వంలోనే ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న ల విగ్రహాలను ఏర్పాటుచేసిన ఘనత మాదే అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వీరనారుల విగ్రహాలకు గౌరవం ఇవ్వకపోవడం వివక్షతకే నిదర్శనమని మండిపడ్డారు.గతంలో పువ్వాడ అజయ్కుమార్ సహకారంతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటైందని,కానీ నేడు ఆ విగ్రహానికి కూడా పూలదండలు వేసే అవకాశం లేకపోవడం బాధాకరమని దుయ్యపట్టారు.బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిన కాంగ్రెస్,ఇప్పుడు రిజర్వేషన్ల పేరిట బీసీలను వంచిస్తోందని విమర్శించారు.ఇకపై బలహీన వర్గాల పోరాటయోధులను అవమానిస్తే జిల్లాలోని బీసీ బిడ్డలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.రేపు తెలంగాణ ఉద్యమ ధీరుడు,తెలంగాణ తండ్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మంత్రులు స్వయంగా నివాళులర్పించి తమ చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ,మక్బూల్,భోజట్ల రామ్మోహన్ ,వీరభద్రం, ఉస్మాన్,కందాల వీరేందర్ నెమలి కిషోర్,ఆసిఫ్,పాలే పొంగు వెంకట్, అఫ్రోజ్, మాధవి,పిట్టల తిరుమల్, ఎడ్లపల్లి నవీన్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను అందించడమే శ్రీ చైతన్య లక్ష్యం

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్









ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26,తరంగాలు : విద్యార్థులకు ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను అందించడమే శ్రీ చైతన్య లక్ష్యం అని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు.శుక్రవారం స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ బీటెక్ విద్యార్థుల కోసం ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిసిఎస్ హెడ్ జేవిఆర్ఎస్ ప్రసాద్, ఇన్ఫోసిస్ టెక్నికల్ హెడ్ నివాస్,ఐసిటి అకాడమీ తెలంగాణ హెడ్ గోపాల్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సాంకేతికతను అందిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం అని విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని సమయపాలన, క్రమశిక్షణ, కృషి మరియు పట్టుదలతో ముందుకు సాగాలని,విద్యారంగంలో సమూలమైన మార్పులు వస్తున్నాయి అని, విద్యార్థులను ప్రపంచతో పోటీ పడే విధంగా వారిని తయారు చేయడం, మార్పులకి అనుగుణంగా టెక్నికల్ విద్య తోపాటు పరిశ్రమలకు కావలసిన స్కిల్స్ నేర్పించడం కోసం మా అధ్యాపక బృందం తయారు చేసిన మైక్రో షెడ్యూల్ ఉత్తమ ఫలితాలు సాధించడం లో ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. మా మీద నమ్మకంతో మా కళాశాలను ఎంచుకున్న తల్లిదండ్రులకి విద్యార్థులకి ధన్యవాదాలు తెలిపారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో 468 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే 100శాతం ప్లేస్మెంట్ ఇచ్చిన కళాశాల గా శ్రీ చైతన్య ముందు వరుసలో ఉంది అని అన్నారు.అమెజాన్ కంపెనీ లో 26.8 లక్షల వార్షికవేతనం తో ఇద్దరు విద్యార్థులు ఎన్నిక అయ్యారు అని అన్నారు.మేము అందుస్తున్న ప్లేసెమెంట్ మరియు ఇంటర్న్షిప్ కి గాను అల్ ఇండియా స్థాయి లో శ్రీ చైతన్య 128వ స్థానం సాధించడం శ్రీ చైతన్య విద్యార్థలకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ–అకాడమిక్ అనుసంధానానికి నిదర్శనం అన్నారు.విద్యార్థులకు మరిన్ని ఇంటర్న్షిప్లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందించి భవిష్యత్తులో ఇంకా మెరుగైన ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు.

ఈ సందర్భంగా టి సి స్ టెక్నికల్ హెడ్ జె వి ర్ స్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత ఐటీ పరిశ్రమలో అవసరమైన ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ టెక్నాలజీస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సృజనాత్మక ఆలోచన, నిరంతర అభ్యాసం మరియు ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్ ద్వారా గ్లోబల్ కెరీర్ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన అన్నారు, విద్యార్థులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించేందుకు కళాశాల అందించే సౌకర్యాలను సమర్థంగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

ఇన్ఫోసిస్ టెక్నికల్ హెడ్ నివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణ, ప్రాజెక్టు పనులలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. సాంకేతికతతో పాటు నైతిక విలువలు, సమాజ సేవలోనూ సమతుల్యత పాటించాలని అన్నారు.పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , సెమికండక్టర్ వంటి భవిష్యత్తు రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఐ సి టి అకాడమీ తెలంగాణ హెడ్ గోపాల్ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ బీటెక్ చదువు సమయంలో సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ప్రాబ్లం సాల్వింగ్ మరియు టీం వర్క్ వంటి నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.భవిష్యత్తులో ఐటీ రంగం వేగంగా మారుతున్నందున, కొత్త టెక్నాలజీలపై నిరంతరంగా నేర్చుకునే అలవాటు అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.కళాశాల అందించే వర్క్ షాప్,ఇంటర్న్ షిప్, ప్రాజెక్టులు వంటివి విద్యార్థుల కెరీర్లో మంచి అవకాశాలకు దారితీస్తాయని అన్నారు.కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. ప్లేస్మెంట్లు, స్టార్టప్ అవకాశాల కోసం కళాశాల అందించే సహకారం, శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రతిరోజు క్రమబద్ధంగా తరగతులకు హాజరు అవుతూ, ప్రాక్టికల్స్, సెమినార్లు, వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

## ఎంపీడీవో శంకర్ నాయక్




పర్వతగిరి,తరంగాలు(సెప్టెంబర్ 26): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నాడు జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల 2వ సాధారణ ఎన్నికలు 2025 కొరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ప్రీసిడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు అందరూ నడుచుకోవాలని, నిబంధనలకు లోబడి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ట్రైనర్లు కృష్ణమూర్తి మరియు రమేష్ లు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి, ప్రిసిడింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



పర్వతగిరి,తరంగాలు (సెప్టెంబర్ 26): తెలంగాణ వీరవనిత, పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా..చింత నెక్కొండ గ్రామంలో హితకారిని సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు గటిక మల్లయ్య,చింత నెక్కొండ బ్రాంచ్ కన్వీనర్ దబ్బెట నరసింహులు,ఘటిక స్వామి కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. తదనంతరం అక్కడి ప్రజలను ఉద్దేశించి గటిక మల్లయ్య మాట్లాడుతూ. వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని పోరాట పటిమను అలవర్చు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సరైన పోషకహారం తో క్షయ అంతం





మహబూబాబాద్,ప్రతినిధి,సెప్టెంబర్. 26,తరంగాలు:
కురవి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి గ్రాస్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో 52 మంది క్షయ వ్యాధి గ్రాస్థులకు పోషకహర కిట్లను అందించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యధికారి డా. విరజిత అధ్యక్షతన జరిగిన సమావేశం లోజిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డా. నెహ్రు నాయక్ మాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు వాడితే టీబీ ని జయించవచ్చని అని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ వరప్రసాద్ మాట్లాడుతూ క్రమం తప్పని మందుల తో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే టీబీ ని అంతం చెయ్యవచ్చు పంపిణీ చేసిన ఆహార సక్రమంగా ఉపయోగించుకోవాలని చూచించారు. పేదల ఆరోగ్యం కోసం సమాజ సంక్షేమం కోసం రెడ్ క్రాస్ సొసైటీ సహకారం అందించటం లో ముందుఉంటుందనితెలిపారు. కార్యక్రమం లో తహసీల్దార్ విజయ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ స్టేట్ మెంబెర్ రవిచంద్ర రెడ్డి, ట్రేసురర్ వెంకట్ రెడ్డి సభ్యులు వెంకన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ ఆఫీసర్ బిక్షపతి, హెల్త్ ఆఫీసర్ గౌస్, అనిల్, క్షయ వ్యాధి సిబ్బంది నీలిమ, అశోక్, రాకేష్, జయరాం, అక్బర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ లు పాల్గొన్నారు.

# లలితా మహా త్రిపుర సుందరి గా భద్రకాళి అమ్మవారు





వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26,తరంగాలు : శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరి గా అలంకరించడానికి ఆంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరీ (లలిత) గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్ర దీక్ష తీసుకొనిన సాధకుడు మంత్రానుష్టానం చేస్తుండగా అమ్మవారు ఈ సాధకుడు ధనం కోసం అనుష్టానం చేస్తున్నాడేమో ఎందుకంటే ధనమూలమిదంజగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుస్తనం వల్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాని స్తుంది అనడానికి సంకేతంగా గురువారం అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. ఐశ్వర్యం కోసమే సాధకుడి అనుష్టానం అంటే సాధన అక్కడికి ఆగిపోతుంది. కానీ అమ్మ ఐశ్వర్యం, బీదరికం గత జన్మలో చేసుకున్న పాపపుణ్యాల ఫలితంగా వస్తుంది, పోతుంది ఇవి ఏవి శాశ్వతం కావు. నాకు ఇహలోకంలో నీపాదాల మీద అచంచలమైన భక్తి, దేహాంతంలో ముక్తి ప్రసాదించమ్మా అని సాధకుడు కోరుతాడు. ముక్తి అనేది నూరు కోట్ల జన్మల పుణ్యం ఉంటే గాని దొరకదు అని వివేకచూడామణిలో శంకరాచార్యులవారు తెలిపారు. మరి ముక్తి అనే పదం మిథ్యయేనా! అన్న శంక కలుగుతుంది. అమ్మవారిని ముద్దుస్వామి దీక్షితులు తమ కృతులలో దయాతీతమోక్షప్రదచతురే అని కీర్తించారు. దాయకు అతీతమైన ఒక మార్ధవమైన గుణంతో ఆ జగన్మాత భక్తులకు ముక్తి కూడా ప్రసాదిస్తుంది అని దీని అర్ధం. అంతేగాక పంచదాశీ, షోడశీ, మంత్ర దీక్షలు తీసుకున్న వారికి మారు జన్మ వుండదు అని శాస్త్రం చెబుతోంది. కాబట్టి దానికి సంకేతంగా ఆ మంత్రాలకు అధిష్టాన దేవతయైన రాజరాజేశ్వరీ (లలిత)గా అలంకరించడంలోని నేపథ్యం. అమ్మవారికి స్కందమాతా క్రమం మరియు బొధాయనమహర్షి ప్రోక్త నవరాత్ర కాల్పాన్ని అనుసరించి దుర్గమహా క్రమంలోనూ పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకి సేవ, సాయంకాలం శేషవాహన సేవలి జరిపారు. పల్లకి సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయి. శేషవాహనంపై సేవింబడిన అమ్మవారి యోగసిద్ది కులుగుతుందని ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు తెలిపారు.

శుక్రవారం లలిత పంచమి పర్వదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని శ్రీ లలితా మహాయాగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఆలయానికివిచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ధర్మకర్తలు తలుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, మోతుకూరి మయూరి,గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్,ఆలయ కార్యనిర్వాహణాధికారి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజనంతరం మహదాశీర్వచనం జరిపి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. ఈ కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ రేవతి దంపతులు, వాగ్దేవి విద్యా సంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్ రెడ్డి- వాణిదేవి, వాహిని దేవి దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు కరణం ఫణి ప్రసాద్ కాంచన దంపతులు, కామిశెట్టి ప్రకాష్ స్వాతి దంపతులు, విష్ణు, మర్రి ఐలయ్య దయాదేవి దంపతులు రోహిత్ అనంత్, నాగిలేటి యశ్వంత్-అపర్ణడెలిషా, డాక్టర్ బి. వెంకటేశ్వర్లు-సునీత దంపతులు, డాక్టర్ బి.సనత్ కుమార్, కుమారి డాక్టర్ బి. వైష్ణవి, మహా శ్రీ వెంకట నరసింహ సాల్వెంట్స్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేతలు కుందూరు రవీందర్ రెడ్డి సుకన్య దంపతులు, భరత్ రెడ్డిలు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు వీరా సంఖ్యలో దేవాలయానికి పోటెత్తారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు. తదుపరి నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం మరియు మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగములు దాతలచే నిర్వహింపబడుతున్నాయి. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అశేష అన్నదానం భద్రకాళి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన్నట్లు కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.

## ఖమ్మం కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్26(తరంగాలు) ఖమ్మం : తెలంగాణ సంస్కృతీ ,సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో మార్కెటింగ్,వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అలిగిన బతుకమ్మ వేడుకలలో మహిళా అధికారులు,సిబ్బందితో కలిసి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ తల్లికి పసుపు కుంకమలతో పూజలు చేశారు. బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో...అంటూ ఆట,పాటలతో ఎమ్మెల్యే సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ,కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ,పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీమ్,మద్దులపల్లి మార్కెట్ కార్యదర్శి ఆంజనేయులు,వైరా మార్కెట్ కార్యదర్శి మొహసీన్ సుల్తానా,మార్కెటింగ్ శాఖ సిబ్బంది రామకృష్ణ,సాదిక్,యశోద,పద్,శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిని కలిసిన ఎన్నికల కమిటీ సభ్యులు




నర్సంపేట సెప్టెంబర్ 26 తరంగాలు: నర్సంపేట రూరల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు మరియు కమిటీ సభ్యులు శుక్రవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎన్నికల కమిటీ పరిశీలకులు నామాల సత్యనారాయణ మండల ఎన్నికల కమిటీ కన్వీనర్ కోమాండ్ల గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు ఈర్ల నరసింహారావులు మోటూరి రవి కొడారి భూక్య వీరన్న నాయక్ కట్ల సుదర్శన్ రెడ్డి బండారి రమేష్ లకు పెద్ది శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసి అన్ని గ్రామాల్లో గులాబీ జెండా ఎగిరే విధంగా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేసే ప్రయత్నం చేస%ా

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



నడికూడ సెప్టెంబర్ 26 తరంగాలుబీతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల రాష్ట్ర కో కన్వినర్, నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అని భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం,

# ఏ వన్ మైసూర్ బేకరీ ని ప్రారంభించిన చైర్మన్ గంటా



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 26,తరంగాలు:
కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో యూనియన్ బ్యాంక్ కు ఎదురుగా ఏర్పాటు చేసిన ఏ వన్ మైసూర్ బేకరీ ని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, రావుల మురళి,వసంతరావు, బట్టు శ్రీనివాస్, పోలేపాక నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కొడుకులను చంపిన తల్లిని అరెస్ట్ చేసిన పోలీసులు..

**-వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య**



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.26, తరంగాలు:కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పందుల శిరీష, ఆమె భర్త తనని పట్టించుకోవడంలేదని, ఇతరులతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని అనుమానిస్తూ, తన యొక్క ముగ్గురు పిల్లలను తన దగ్గరకి రాకుండా తన అత్త మామల వద్దనే ఉంచుతున్నాడనే ఆగ్రహంతో, తాను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. తాను చనిపోతే తన పిల్లలు ఆగం అవుతారని, తన పిల్లలను చంపి, తర్వాత తాను చనిపోదామని నిర్ధారించుకొని అందులో బాగంగా మూడవ సంతానంగా జన్మించిన కొడుకు నిహాల్, 2 సం.లు, ను తేది 15.01.2025 రోజున నీటి సంపు లో పడేసి చంపింది. తర్వాత తేది 24.09.2025 రోజున ఇంట్లో ఎవరు లేనిది చూసి తన పెద్ద కొడుకు మనీష్ కుమార్, 5 సం.లు ను

# ఎన్నికల కమిషన్ నియమాలకు అనుగుణంగా వ్యవహరించాలి




మహబూబాబాద్,ప్రతినిధి, సెప్టెంబర్.26,తరంగాలు: శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సీఈవో పురుషోత్తం,లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల విధులు నిర్వహించనున్న రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయి లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రేనర్స్, శిక్షణ నోడల్ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులుబాధ్యతాయుతంగా, పారదర్శకంగా, ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా అప్రమత్తంగా, నిబంధనలకు అనుగుణంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ఆదేశించారు. ప్రతి ప్రశ్నకు ఎన్నికలకు సంబంధించిన గైడ్లైన్స్ లో పొందుపరచడం జరిగిందని ఎన్నికల విధులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉద్యోగులు మాస్టర్ ట్రేనర్స్, ల వద్ద తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునితెలిపారు.నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించారు, వాటిని పూర్తిగా పరిశీలించి ఆమోదం తిరస్కరణ వివరాలు అన్ని స్పష్టంగా ప్రకటించాలని, సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పోలింగ్, కౌంటింగ్ సమయాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం అన్ని సిద్ధం చేయాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీళ్లచెరువులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

**- అమ్మవారికి రూ.16.50 లక్షలతో అలంకరణ**
**- కుంకుమ పూజకు హాజరైన మహిళలు.**



పాలేరు ఆర్సీ,26 సెప్టెంబర్ ( తరంగాలు) పాలే రు నియోజకవర్గంలోని కూసు మంచి మండలం జీళ్లచెర ువు గ్రామంలో శరన్నవరాత్రులు ఉత్సవాలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ధనలక్ష్మికి భక్తులు ఘనంగా పూజలు చేశారు. రూ.9లక్షలతో అమ్మవారికి అలంకరణ జీళ్లచెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి భజనమండలి ఆధ్వర్యంలో కొత్త బజార్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద అమ్మవారికి రూ.9లక్షలతో అలంకరించారు. 500, 100, 50, 20 నోట్లు, 10, 5 రూపాయల కాయిన్లతో అలంకరించారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం రాత్రి ఏర్పాటు చేసిన కుంకుమ పూజకు భారీగా మహిళలు హాజరైయ్యారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.రూ.7.50 లక్షలతో అలంకరణ..గ్రామంలోని రామాలయం బజారులో శ్రీ శ్రీ రామభక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.


# దీక్షితను సన్మానించిన బి.ఆర్.ఎస్ నాయకులు



నర్సంపేట సెప్టెంబర్ 26 తరంగాలు: నర్సంపేట మండలంలోని గురజాల గ్రామానికి చెందిన కొమ్ము రవి రజిత దంపతుల కూతురు దీక్షిత ఇటీవల ఉస్మానియా మెడికల్ కళాశాలలో అడ్మిషన్ పొందడంతో గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు శుక్రవారం దీక్షితకు పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా పార్టీ క్లస్టర్ ఇన్చార్జి మోటూరి రవి మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో అడ్మిషన్ పొందడం అభినందనీయమన్నారు. దీక్షిత ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని రవి పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, మాజీ ఎంపీటీసీ బండారి శ్రీలత రమేష్, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు, మాజీ ఎంపీటీసీ గడ్డం కొమరయ్య, మాజీ సర్పంచ్ రాయపురెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీకాంత్, మండల యూత్ ఉపాధ్యక్షుడు గజ్జి శ్రీరామ్, మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు బండారి రమేష్, గౌడ సంఘం అధ్యక్షుడు మంచిక దేవేందర్, సహాయ కార్యదర్శి గొడిశాల అశోక్, మాజీ వార్డు సభ్యులు ముదురు రమేష్, కొక్కు రామ్ రాజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్లు బొల్లం మోహన్ రావు, ఎడ్ల రవీందర్, సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, సార కొమ్మాలు, ముచ్చింపుల చిన్న రవి, కలవచర్ల కృష్ణమాచారి, యశోద నర్సింగ్గం, మర్ద అనిల్, కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు డ్యాక శ్రీనివాస్, కురుమ సంఘం ఉపాధ్యక్షుడు డ్యాక రవి, మండల కోశాధికారి ఆరే సుధాకర్, గోశాల బిక్షపతి, అల్లి శ్రీను, ఆరెపల్లి రాజు, ఉమ్మల్ల రాజు, చిన్న పెల్లి ఎల్లయ్య, పెద్దారపు వీరస్వామి, డ్యాక కుమారస్వామి, అల్లి రవి, అల్లి రితిన్, డ్యాక కుమారస్వామి, అల్లి కుమారస్వామి, అల్లి రాజయ్య, అల్లి కొమురయ్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓవర్సీస్ విద్యా నిధి పథకము నకు యస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువు పొడగింపు

మహబూబాబాద్, ప్రతినిధి సెప్టెంబర్.26, తరంగాలు:2024-25 వ, విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్య సించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖద్వారానిర్వహించబడుచున్న ' అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము"ద్వారా షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు రూపాయలు 20 లక్షలు స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించ డమైనదని, యు. యస్.ఎ. యు కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న యస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు తేది: 19-11-2025 వ వరకు గడువు పొడగించడం జరిగిందని అన్నారు. ఈ గడువు లోగా ధరఖాస్తు చేసుకోవాలని, మరియు ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరుగుతుందని ఆసక్తి గల యస్సీ విద్యార్థులు ఇట్టి సదవకాశమును వినియోగించుకోగలరని తెలిపారు.అభ్యర్థులు:- తెలంగాణకు చెందిన యస్సీ కులమునకు చెందినవారై ఉండాలని, సం. ఆదాయము 5.00 లక్షలకు మించే కుండ ఉండాలని. పి.జి చదవడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో మొదటి మార్కులు వచ్చిఉండాలని%ూ జుఖీూ/×జుూూ/+= జు/+హీూ% నందు అర్హత కలిగి ఉండాలని పాస్ పోర్ట్ నందు విసా అర్హత కలిగి ఉండాలని విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలని ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులని అన్నారు.కావున జిల్లాలోని అర్హులైన యస్సీ



విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్లో %ఙఙ్.వశ్రీఖఅ-స్త్రుఖఋ.వజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో నిర్దిష్టమైన ఫార్మాట్లో అవసరమైన డాక్యుమెంట్లతో విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఈ పథకం నకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ పాసు వెబ్ సైట్లో లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

# చంద్రబోయిన. గాంధీ కుటుంబానికి అండగా. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

పాలేరు ఆర్సీ,26 సెప్టెంబర్ (తరంగాలు). కూసుమంచి మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చంద్రబోయిన. గాంధీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటీవల అకాల మరణం చెందారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ తెలువగా శుక్రవారం వారి స్వగృహం పాలేరు నందు వెళ్లి అర క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు యడవెల్లి. రామి రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు బెల్లంకొండ. కిరణ్,కూసుమంచి మండల నాయకులు దోమల వెంకన్న, తైదాల. వీరాస్వామి, పులగిరి. వీరబాబు, ఉపేందర్ రెడ్డి,షేక్. మీరా, బాలాజీ



నాయక్,లచ్చయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురం బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నర్సంపేట సెప్టెంబర్ 26 తరంగాలు: నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ బి ఆర్ ఎస్ నూతన కమిటీ అధ్యక్షుడిగా వేముల పెల్లి కుమారస్వామి ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ లు శుక్రవారం వెల్లడించారు. శుక్రవారం లింగాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షునిగా వేములపల్లి కుమారస్వామి ఉపాధ్యక్షులు అజ్మీర మోహన్, తిక్క హరీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగ శంకర్ లింగం, ప్రధాన కార్యదర్శి గోపతి ఎల్లయ్య అధికార ప్రతినిధి ముత్యాల రంజిత్, కార్యదర్శి మూగల కమలాకర్, కోశాధికారి నిమ్మరబోయిన వీరయ్య, కార్యవర్గ సభ్యులు బొంత బిక్షపతి, ఎం. ఐలయ్య, ముమ్మిరెడ్డి లింగారెడ్డి, అల్లెపు బిక్షపతి, తప్పేట నరసయ్య, గుగులోతు బద్రు, వెంగల్ దాసు వీరస్వామి, పాతు సుధాకర్, తిక్క రవితోపాటు పలువురు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ లు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు గ్రామంలో పార్టీని బలోపేతం కోసం పని చేయాలని కోరారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నవీన్ల సురేష్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు ఉమా అశోక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మెరుగు యాకయ్య, మాజీ ఎంపీటీసీ పసునూటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ వేములపల్లి రాజ్ కుమార్, గ్రామ కమిటీ మాజీ చైర్మన్ కట్టయ్య, సీనియర్ నాయకులు అజ్మీర రాములు,



బొట్టుపెల్లి కుమార్, నామోజు భాస్కర్, ఓరుగంటి రజిత, అజ్మీర శ్రీను, బొంత అశోక్, పుట్ట భద్రయ్య, దూరయ్య, తప్పేట రాజేందర్, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## చెరువులో పడి మహిళా మృతి



నర్సంపేట సెప్టెంబర్ 26 తరంగాలు : ఓ మహిళ చెరువులో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది వివరాల్లోకి వెళితే నర్సంపేట మండలంలోని మాదన్నపేట చెరువు లో ఓ మహిళ శవమై తేలింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాంజీపేట శివారు నర్సనాయక్ తండాకు చెందిన కొర్ర అచ్చమ్మ (65) చెరువులో పడి మృతి చెందింది. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది అచ్చమను పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేటకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు అనంతరం వారి బంధువులు స్వగ్రామానికి తీసుకెళ్లి దహన సంస్కారాలు నిర్వహించారు. మృతురాలు అచ్చమ్మకు భర్త చనిపోగా ఇద్దరు కుమారులు ఉన్నారు. గురువారం రాత్రి మాదన్నపేట కట్టపై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలోని గుడిగంట మాయం కావడం శుక్రవారం ఓ మహిళ చెరువులో శవమై తేలడం పట్ల స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది.

## అకాల వర్షంతో నీట మునిగిన పత్తి చేలు..





పాలేరు ఆర్సీ,26సెప్టెంబర్ ( తరంగాలు)

పాలేరు నియోజకవర్గం లోని గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా .తిరుమలాయపాలెం మండలంలో గత 10 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పత్తి పంట మొత్తం నీట మునిగింది. చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో ఉన్న పత్తి చేను నీట మునిగి పత్తి రైతును ఆందోళనకు గురి చేసింది. రైతు ఇప్పటివరకు ఎకరానికి 50000 వేల వరకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తుందన్న తరుణంలో అకాల వర్షం పత్తి పంట సాగు చేస్తున్న రైతుకు శాపంగా మారింది. ప్రభుత్వం పత్తి పంట నీట మునిగిన రైతులు వివరాలు సేకరించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. తిరుమలాయపాలెం మండలంలో ప్రధానంగా పత్తి, మిర్చి, వరి ,సాగు అధికంగా ఉంటుంది. అకాల వర్షం వల్ల రైతులు పంట పై పెట్టిన పెట్టుబడి వస్తదా అని ఆలోచనలో పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు రంగంలో దించి నీట మునిగిన పత్తి పంట వివరాలను సేకరించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## గోమాత(ఆవు) కు శ్రీమంతం



నర్సంపేట సెప్టెంబర్ 26 తరంగాలు: నర్సంపేట మండలం దాసరి పల్లి గ్రామంలో గోమాత(ఆవు)కు శ్రీమంతం పండుగను ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట మండలం దాసరి పల్లె గ్రామానికి చెందిన రైతు పెండ్యాల సురేందర్ విజయ దంపతులు తాము పెంచుకుంటున్న ఆవుకు గౌరీ గా నామకరణం చేసి అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. తమ ఇంట్లో కుటుంబ సభ్యురాలిగా చూసుకుంటున్న ఆవు(గౌరీ) ఇటీవల గర్భం దాల్చడంతో సురేందర్ కుటుంబ సభ్యులు, తమ బంధుమిత్రులను, గ్రామస్తులను ఇంటికి ఆహ్వానించి ఆవు(గౌరీ)కి అంగరంగ వైభవంగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. గోవు కు శ్రీమంతం నిర్వహించడం పట్ల గ్రామస్తులు సురేందర్ దంపతులను అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది



వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 26,తరంగాలు : స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జీవో 09 విడుదల చేసింది.బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతంలి హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరించి, ఆర్డినెన్స్‌ను తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లను వర్తింపజేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అన్నివర్గాలు హర్షిస్తున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీలకు పదవులు దక్కుతాయని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, సెప్టెంబర్ 26,తరంగాలు :ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెరటి యాదవ రెడ్డి మనుమడి మొదటి పుట్టినరోజు వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా
ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, లేతకుల మహేందర్ రెడ్డి, నార్లపురం రాజు, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

- ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్
- భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు



వాషింగ్టన్,సెప్టెంబర్26 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు.అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

## మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు




వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 26,తరంగాలు : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఐదో రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మి అవతారాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేటకు చెందిన ఉత్తలూరి. కృష్ణవేణి 10 వేల రూపాయలతో అమ్మవారికి ధనలక్ష్మి అలంకారం చేయించారు. వంగాల ప్రతిభ జితేందర్ రెడ్డి దంపతులు మహాలక్ష్మికి సహస్ర నామార్చనతో విశేష పుష్పార్చన జరిపించారు. వేద పండితులు కలకోట గోపాలచారి ఆధ్వర్యంలో అర్చకులు రామాచారి, శ్రవణ్ కుమార్, ప్రశాంత్,
సాయి తేజలు పుష్పార్చనను శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం దాతలకు మహాదాశీర్వచనం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం వందలమంది మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేసి లలిత సహస్ర నామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

### మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



రాయపర్తి, సెప్టెంబర్ 26,తరంగాలు: రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామ యూత్ సంఘాలు కొండూరు లోని యువకులు,మొత్తం ఒకే వేదికగా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.మునుపు ఎన్నడు లేని విధంగా మండలంలోనే భారీ విగ్రహంగా కొండూరు గ్రామంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.శుక్రవారం రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.గ్రామంలోని పూస సతీష్ లక్ష్మీ దేవి కుటుంబసమేతంగా గ్రామంలోని ప్రజలకు భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతంచేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని కులాల వారితో కలిసి ఒకే వేదికగా నవరాత్రి ఉత్సవాలు చేయడం హర్షణీయం అని యూత్ సంఘాల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామయూత్‌సంఘాలఅధ్యక్షులు పాల్గొన్నారు.

## స్కందమాత గా అమ్మవారు



వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 26,తరంగాలు : ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఆవరణలో గల శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయ నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు అమ్మ వారు స్కందమాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యాహ్నికము, నవావర్ణార్చన, బావనోపనిషత్పారాయణము చండీ సప్తశతి పారాయణం, చండీహవనం (చండీ హెూమం) కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధు శర్మ,శ్రీనివాస్, నరేష్ శర్మ, దేవేందర్,భక్తులు అర్చక సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తెలిపారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత

వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26,తరంగాలు : తెలంగాణ ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా హంటర్ రోడ్, న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పోరాట యోధురాలని ఆమె ఎంతో మందికి స్ఫూర్తిని చ్చారని అన్నారు. తెలంగాణ తెగువను, పోరాట పటిమను ప్రపంచానికి చాటిచెప్పిన చాకలి ఐలమ్మను స్మరించుకుందామన్నారు. వారు చూపిన బాటలో నడుస్తూ తెలంగాణ మహిళలను శక్తిమంతులుగా చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందన్నారు. అనంతరం మాచిదేవ ట్రస్ట్ భవన్ ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. అక్కడ ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పలువురు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసీ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్



జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకటరెడ్డి, సంధ్యా రాణి, హనుమకొండ, వరంగల్ ఆర్డిఓలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.


తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463



# నవీన్ పోలిశెట్టి. అనగనగా ఒకరాజు




నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీ-మ్ షేర్ చేసింది. నటీ-నటు-లిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్లు-గా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీ-మ్ షేర్ చేసింది. తనదైన కామెడీ -టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్థం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీ-జర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. టీజర్ లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటాపోటీగా నవ్వులు పంచారు. వినోదాల వేడుకకు వేదికగా ఈ టీజర్ నిలిచింది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నవీన్ యొక్క అద్భుతమైన కామెడీ -టైమింగ్ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీ-జర్ నిలిచింది. కేవలం ఒక నిమిషం కంటే ఎక్కువ నిడివితో రూపొందిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అంతేకాకుండా హాస్యం, తాజాదనం మరియు కమర్షియల్ పంచ్‌లను మిళితం చేసే చిత్రాలను ఎంచుకోవడంలో నవీన్ పొలిశెట్టి నైపుణ్యాన్ని పునరుద్ఘాటించింది. టీ-జర్ చూసిన ప్రతి ఒక్కరూ నవీన్ ఖాతాలో మరో ఘన విజయం ఖాయమని ప్రశంసలు కురిపిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగ ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.



## ఓటిటిలోకి మళయాళ హిట్ మూవీ హృదయపూర్వం





విలక్షణ పాత్రలతో మెప్పించే మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'హృదయపూర్వం'. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లు- వసూలుచేసిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న సందీప్ బాలకృష్ణన్ (మోహన్‌లాల్)కు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఆర్మీ కర్నల్ రవిచంద్రన్ గుండెను వైద్యులు అమరుస్తారు. అతడి ఆరోగ్యం కుదుటపడేవరకూ సహాయం చేయడానికి తోడుగా జెర్రీ (సంగీత్ ప్రతాప్)ను ఆస్పత్రి నియమిస్తుంది. సందీప్ తాను నడుపుతున్న క్లౌడ్ కిచెన్ వ్యవహారాలు చూసుకుంటూ ఉండగా, కర్నల్ రవిచంద్రన్ కుమార్తె హరిత (మాళవిక మోహనన్) అతడి దగ్గరకు వస్తుంది. తనకు నిశ్చితార్థం కుదిరిందని, ఆ వేడుకకు రావాలని కోరుతుంది. తొలుత రానని చెప్పినా, ఆ తర్వాత జెర్రీతో కలిసి సందీప్ పుణె వెళ్తాడు. మరి అక్కడికి వెళ్లాక అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? హరిత నిశ్చితార్థం ఆగిపోవడానికి కారణం ఎవరు? కర్నల్ రవి భార్య, కుమార్తె హరిత.. సందీప్‌పై చూపిన ప్రేమ, ఆప్యాయత ఎలాంటి పరిస్థితులకు దారితీసింది? తెలియాలంటే సినిమా చూడాల్సిందే. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి మరణించిన వేరొకరి అవయవాలను అమర్చడం ఒకరకంగా ఇద్దరికీ పునర్జన్మ ఇచ్చినట్లే. ఈ నేపథ్యంతో ఇప్పటికే ఎన్నో కథలు వచ్చాయి.

## తల్లి కాబోతున్న పవన్ కళ్యాణ్ హీరోయిన్.. వైరల్ అవుతున్న బేబి బంప్ పిక్స్

టాలీవుడ్‌లో వెన్నెల సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన పార్వతి మెల్టన్, జల్సా మూవీలో పవన్ కళ్యాణ్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత గేమ్, అల్లరే అల్లరి, మధుమాసం వంటి సినిమాల్లో నటించినప్పటికీ, జల్సా మూవీ మాత్రమే ఆమెకు పేరు తీసుకువచ్చింది. అయితే ఆ సినిమాలో ఇలియానా మెయిన్ హీరోయిన్‌గా ఉండటంతో, పార్వతికి హీరోయిన్‌గా పెద్దగా పేరు రాలేదు. ఆ తర్వాత మహేష్ బాబు దూకుడు , బాలకృష్ణ శ్రీమన్నారాయణ వంటి సినిమాల్లో ఐటమ్ సాంగ్స్‌లో హొయలు పోయింది. అనంతరం సినీ రంగానికి దూరమై, 2012లో అమెరికాలోని ఓ బిజినెస్ మ్యాన్‌ను వివాహం చేసుకుని అక్కడే సెటిల్ అయ్యింది.ఇటీవల పార్వతి మెల్టన్ పెళ్లైన 13 ఏళ్ల తర్వాత తల్లి కాబోతున్నానని ఆనందకరమైన వార్తను అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న ఆమె బేబీ బంప్ ఫోటోషూట్ చేయించుకుని సోషల్ మీడియాలో షేర్ చేసింది. వైట్ డ్రెస్‌లో గర్భిణీ సౌందర్యాన్ని అద్దిన ఆమె తాజా ఫోటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలు చూసిన అభిమానులు, "తల్లి అవుతున్నా కూడా హాట్‌నెస్ ఏమాత్రం తగ్గలేదు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి షాకింగ్ విషయాలు వెల్లడించిన ఆమె, "ఇండస్ట్రీలో ఉన్నప్పుడు కొంతమంది డైరెక్టర్ల వల్లే నా కెరీర్ నాశనమైంది" అని చెప్పింది. పేర్లు చెప్పకపోయినా, నెటిజన్లు మాత్రం కొన్ని పేర్లను సోషల్ మీడియాలో చర్చిస్తున్నారు. ఇప్పుడు తల్లి కాబోతున్న ఆనందంలో ఉన్న పార్వతి మెల్టన్, బిడ్డ పుట్టిన తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇస్తుందా లేదా అనేది చూడాలి. అయితే పెళ్లైన 13 ఏళ్ల తర్వాత పార్వతి తల్లి కావడంతో ఈ అమ్మడు ఉపాసన రికార్డ్ బ్రేక్ చేసిందని కామెంట్ చేస్తున్నారు. రామ్ చరణ్- ఉపాసన దంపతలు కూడా చాలా ఏళ్ల తర్వాత పిల్లలని ప్లాన్ చేసిన విషయం తెలిసిందే.



# ఓటిటిలోకి వస్తున్న మదరాసి




అమరన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'మదరాసి' అంటూ వచ్చి సూపర్ హిట్‌ను అందుకున్నాడు తమిళ నటుడు శివ కార్తికేయన్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ- అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అక్టోబర్ 1నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.



# ఓజి విజయం ..సుజిత్ త్యాగాలకు నిదర్శనం

'ఓజీ' సినిమా విజయం ఆ దర్శకుడు చేసిన త్యాగాలకు నిదర్శనమని నటి శ్రియా రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ మూవీలో గీతగా శ్రియారెడ్డి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. తాజాగా ఆమె సుజీత్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. సుజీత్ రాసిన పాత్ర తెరపై మరోసారి అద్భుతం సృష్టించింది. 'ఓజీ'లాంటి సినిమాను అంగీకరించడానికి అంత పెద్ద ప్రాజెక్ట్‌లో గుర్తింపు తెచ్చుకోవడానికి ఆత్మవిశ్వాసం ఉన్న దర్శకుడు అవసరం. సుజీత్ అలాంటి దర్శకుడే. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఉన్నతంగా ఆలోచించినప్పుడు ఇలాంటి అద్భుతాలు జరుగుతాయి. నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో మీరూ ఒకరు. ఈ విజయానికి పూర్తి అర్హులు. మీ కృషి, విశ్వాసం, మీరు చేసిన త్యాగాలు అన్నీ ఈ విజయానికి నిదర్శనం అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఓజీ'ని ఇప్పటికే సినీ ప్రముఖులు వీక్షించి రివ్యూలు ఇచ్చారు. తాజాగా ఈ చిత్రాన్ని చూడడం కోసమే హైదరాబాద్ వచ్చినట్లు- కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తెలిపారు. 'ఈ మాస్ చిత్రాన్ని తెలుగు ఆడియన్స్‌తో కలిసి చూస్తేనే కదా అసలైన ఆనందం' అని తాను సినిమా చూస్తోన్న వీడియోను పంచుకున్నారు.

# ఓజి తొలిరోజు 154 కోట్ల కలెక్షన్



సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' విడుదలైంది. ఫ్యాన్స్ ఆశించినట్టే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత వసూలు చేసిందన్న ప్రశ్నకు చిత్ర బృందం తాజాగా సమాధానమిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ.154కోట్లకుపైగా వసూలు చేసిందని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పవర్‌ఫుల్ పోస్టర్ పంచుకుంటూ 'ఇది పవన్ కల్యాణ్ సినిమా. చరిత్రను ఓజీ చెరిపేసింది' అని క్యాప్షన్ పెట్టింది.